అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
శనివారం 02, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :228 | పేజీలు :07

రేపు మడికొండకు సీఎం రేవంత్ రెడ్డి!

డిప్యూటీ సీఎం, మంత్రులు కూడా..

02

మానుకోట మార్కెట్ చైర్మన్ గా సుధాకర్

వైస్ చైర్మన్ గా మదన్ గోపాల్

మహబూబాబాద్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్ గా ఎస్లావత్ సుధాకర్, వైస్ చైర్ పర్సన్ గా లోయ మదన్ గోపాల్ తో పాటు నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది.

07

తాడిచర్ల ఓసీలో సిండికేట్ బిజినెస్..!

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం తాడిచర్ల కేంద్రంగా ఓపెన్ కాస్ట్‌లో ఏఎమ్మార్ కంపెనీ, సంబంధిత అధికార వ్యక్తులు ఏకమవుతున్నారు. తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నుండి భూపాలపల్లిలోని కేటీపీపీ ప్లాంట్ కు నిత్యం వందలాది లారీల్లో బొగ్గుని రెండు, మూడు ట్రిప్పుల చొప్పున ఓవర్ లోడ్ తో తరలిస్తుండగా 353 జాతీయ రహదారినే ఛిద్రం చేస్తున్నారు. ఇంతలా జరిగే ఈ తతంగాన్ని ఎవరికీ తెలియనీయకుండా సంయుక్తంగా వారు అందరినీ ఏకం చేస్తూ ముందుకుసాగుతున్నారు. అడ్డువచ్చిన వారికి నయానో.. భయానో రూపకంగా చలాయిస్తూ రాజ్యమేలుతుండగా చూస్తుండడం ఉన్నతాధికారుల వంతు అవుతున్నది. ఇరువురి సమన్వయంతో బాజాప్తా సిండికేట్ అవతారమెత్తి దందాకు తెరలేపగా పట్టించుకోవాల్సిన ఆ పై స్థాయి ఉన్నతాధికారులు జీహుజూర్ అంటూ ఏఎమ్మార్ కంపెనీకే ఫిదా అవుతున్నారు. దీంతో ఏఎమ్మార్ కంపెనీ తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నుండి బొగ్గును ఓవర్ లోడ్ తో తరలిస్తుండగా చూస్తుండడం లారీ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ వంతు అవుతున్నదనే వాదనలు బహిర్గంగా వినబడుతున్నాయి. - అక్షరదర్బార్, కాటారం

- ఏఎమ్మార్, సంబంధిత అధికారుల కుమ్మక్కు
- నిత్యం అధిక లోడుతో వెళ్తున్న బొగ్గు లారీలు
- వ్యవస్థనే శాసిస్తున్న ఏఎమ్మార్ కంపెనీ
- ఛిద్రమవుతున్న రోడ్లు
- పట్టించుకోని సంబంధిత జిల్లా అధికారులు

02

తెలంగాణ ఓటర్లు 3, 34, 26, 323..

- ఈనెల 28వరకు డ్రాఫ్ట్ జాబితాపై అభ్యంతరాలు
- జనవరి 6న ఫైనల్ లిస్ట్ ప్రకటన
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

06

కుల గణనతో మేలు

- రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్
- హనుమకొండ కలెక్టరేట్‌లో రాష్ట్ర బీసీ కమిషన్ సమావేశం

07

తూకం లీలలు!

- ఎంఎల్ఎస్ గోదాము వద్ద ఒక బియ్యం బస్తా తూకం వేయగా 53 కిలోల బరువు
- అదే బస్తాను రేషన్ దుకాణంలోని కాంటాపై తూకం వేస్తే 49 కిలోల 730 గ్రాములు
- ఒకే బియ్యం బస్తాను తూకం వేసిన రెండు కాంటాలు కూడా ఎలక్ట్రానిక్ కాంటాలే

ఒక బియ్యం బస్తాలోనే మూడు కిలోలకు పైగా తేడా

గోదాము వద్ద కాంటాను అడ్జస్ట్ చేశారని ఆరోపిస్తున్న డీలర్లు

చర్చనీయమైన పౌరసరఫరాల సంస్థ కాంటాల వ్యవహారం

సంస్థ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు

06

అందరివాడు

కరడుగట్టిన గులాబీ సైనికుడు..

నిఖార్సైన ఉద్యమకారుడు

పార్టీలకు అతీతంగా అభిమాన గణం..

నాగుర్ల వెంకన్న... ఓ విలక్షణ నేత. పార్టీలకు అతీతంగా అభిమాన గణం, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే సేవాగుణం మెండుగా ఉన్న లీడర్. అందరివాడుగా, అజాత శత్రువుగా ఓరుగల్లు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఉమ్మడి జిల్లాలో ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊపిరులూదిన అతికొద్ది మంది నేతల్లో ఆయన ప్రముఖులు. నమ్మిన సిద్ధాంతం కోసం తెగించి కొట్లాడే నైజం.. నమ్ముకున్న వాళ్ల కోసం అవమానాలనూ నవ్వుతూ స్వీకరించే వ్యక్తిత్వం ఆయన సొంతం. రెండుసార్లు ఎమ్మెల్యే టికెట్ చేజారినా.. తప్పటడుగు వేయలేదు, ప్రలోభాలకు లొంగలేదు. రాజకీయంగా ఒడిదొడుకులు ఎదురైనా కలబడి నిలడ్డారు. కళ్ళ ముందు ఎన్నో అవకాశాలు కనిపిస్తున్నా, కారు పార్టీనే నమ్ముకుని దానితోనే ప్రయాణం సాగిస్తున్నారు. అధినేత కేసీఆర్ నాయకత్వంలో నిఖార్సైన ఉద్యమకారుడిగా నడుస్తున్నారు. ప్రజలపై స్వారీ చేయడానికి రాజకీయాలు కాదని, సేవ చేయడానికేనన్న సిద్ధాంతాన్ని గట్టిగా నమ్మారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో చిరకాల స్వప్నం నెరవేరిందని, కేసీఆర్ అండ, జనం ఆశీస్సులతో చట్టసభల్లోకి అడుగుపెట్టడమే మిగిలి ఉందని ధీమాతో ఉన్నారు. నర్సక్కపల్లి నుంచి పట్నందాకా నాగుర్ల వెంకన్న సాగించిన స్ఫూర్తిదాయక ప్రస్తానంపై అక్షరదర్బార్ ప్రత్యేక కథనం..

-అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- లోపలి పేజీల్లో

- ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే సేవాగుణం
- 2001 నుంచి నేటి దాక కేసీఆర్‌కు నమ్మిన బంటు
- పరకాల కేంద్రంగా ఉద్యమానికి ఊపిరిలూదిన నేత..
- ఓరుగల్లు రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన నాగుర్ల ..
- కేసులు, నిర్బంధాలను ధిక్కరించిన వ్యక్తిత్వం..
- నర్సక్కపల్లి నుంచి పట్నందాకా స్ఫూర్తిదాయక ప్రస్తానం
- నవత వెంకన్నపై అక్షరదర్బార్ ప్రత్యేక కథనం..

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- ఏఎమ్మార్, సంబంధిత అధికారుల కుమ్మక్కు
- నిత్యం అధిక లోడుతో వెళ్తున్న బొగ్గు లారీలు
- వ్యవస్థనే శాసిస్తున్న ఏఎమ్మార్ కంపెనీ
- ఛిద్రమవుతున్న రోడ్లు
- పట్టించుకోని సంబంధిత జిల్లా అధికారులు

తాడిచర్ల ఓసీలో సిండికేట్ బిజినెస్..!

అక్షరదర్బార్, కాటారం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం తాడిచర్ల కేంద్రంగా ఓపెన్ కాస్ట్లో ఏఎమ్మార్ కంపెనీ, సంబంధిత అధికార వ్యక్తులు ఏకమవుతున్నారు. తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నుండి భూపాలపల్లిలోని కేటీపీపీ ప్లాంట్ కు నిత్యం వందలాది లారీల్లో బొగ్గుని రెండు, మూడు ట్రిప్పుల చొప్పున ఓవర్ లోడ్తో తరలిస్తుండగా 353 జాతీయ రహదారినే ఛిద్రం చేస్తున్నారు. ఇంతలా జరిగే ఈ తతంగాన్ని ఎవరికీ తెలియనీయకుండా సంయుక్తంగా వారు అందరినీ ఏకం చేస్తూ ముందుకుసాగుతున్నారు. అడ్డువచ్చిన వారికి నయానో.. భయానో రూపకంగా చలాయిస్తూ రాజ్యమేలుతుండగా చూస్తుండడం ఉన్నతాధికారుల వంతు అవుతున్నది. ఇరువురి సమన్వయంతో బాజాప్తా సిండికేట్ అవతారమెత్తి దందాకు తెరలేపగా పట్టించుకోవాల్సిన ఆ పై స్థాయి ఉన్నతాధికారులు జీహుజూర్ అంటూ ఏఎమ్మార్ కంపెనీకే ఫిదా అవుతున్నారు. దీంతో ఏఎమ్మార్ కంపెనీ తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నుండి బొగ్గును ఓవర్ లోడ్ తో తరలిస్తుండగా చూస్తుండడం లారీ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ వంతు అవుతున్నదనే వాదనలు బహిర్గంగా వినబడుతున్నాయి.

- దర్జాగా బొగ్గు ఓవర్ లోడ్ రవాణా

తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నుండీ కేటీపీపీ ప్లాంట్ వరకు నిత్యం సుమారు 160 లారీల వరకు బొగ్గుని తరలిస్తూ వెళుతుంటాయి.వెళ్లే లారీల్లో పాసింగ్ నిబంధనల ప్రకారం బొగ్గును తరలించాల్సింది ఉండగా తమ కుయుక్త ఆలోచనలని ఉపయోగించిన ఏఎమ్మార్ కంపెనీ , సంబంధిత జిల్లా అధికారులతో ఒప్పందం కుదుర్చుకుని ఓవర్ లోడ్ తతాంగాన్ని ఎంచుకున్నట్లు సమాచారం. ఒక లారీకి నిబంధనల ప్రకారం 14 లారీల టైర్లకు విత్ఔట్ లారీ 32 టన్నులు,16 లారీల టైర్లకు విత్ఔట్ లారీ 35 టన్నుల మేర బొగ్గును తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఈ క్రమంలో సదరు కంపెనీ,అధికారులంతా కలిసి ఒక్కో లారీలో 13 ,10 టన్నుల ఓవర్ లోడ్ బొగ్గును తరలిస్తూ క్యాష్ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇంత జరుతున్నా పట్టించుకోవాల్సిన ఆర్టీఏ, మైనింగ్ శాఖల అధికారులు నెల నెలా సమర్పించుకునే ఆతిథ్యానికి ఆతిథ్యులని పలువరు చర్చించుకుంటున్నారు.

- ఛిద్రమవుతున్న రహదారులు

తాడిచర్ల ఓపెన్ కాస్ట్ నుండి తరలివెళ్తున్న బొగ్గు లారీల కారణంగా కొయ్యూరు నుండి భూపాలపల్లి ప్రధాన రహదారులు ఛిద్రమవుతున్నాయి. బొగ్గు లారీల ఓవర్ లోడ్ దాష్టీకానికి ప్రధాన రహదారులు రైలు పట్టాల మాదరి దర్శనమిస్తుండగా ఆ రోడ్డు గుండా ప్రయాణం చేస్తున్న ఎంతో మంది ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. బొగ్గు లారీలకు సంబంధించి బొగ్గు కిందపడకుండా ఉండేందుకు గానూ సరిగ్గా లారీపై పరదా వేయాల్సింది ఉండగా అవేమి పట్టించుకోకుండానే మమ్మల్నీ ఎవరేం చేస్తారనే ధీమాతో నామమాత్రంగా పరదాలు కప్పుతూ చేతులు దులుపుకుంటున్నారు. దీంతో లారీల్లోని బొగ్గు కింద పడుతుండగా ఆ వెంట వచ్చే ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. కాగా ఇటీవల కాలంలో బొగ్గు లారీల భీభత్సం కారణంగా తాడిచర్ల– మల్లారం మధ్యలో పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలం పెంచికల్ పేట గ్రామానికి చెందిన గొడిసెల శ్రీకాంత్ ఓసీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూ మృతిచెందిన విషయం విధితమే.

తండ్రి కల సాకారం చేసిన కూతురు

- లెక్చరర్ గా ఉద్యోగం సాధించిన భావన

అక్షరదర్బార్, కమలాపురం: కూతురిని లెక్చరర్ గా చూడాలన్న తన తండ్రి కలను సహకారం చేసింది గుండేటి భావన. ప్రభుత్వ లెక్చరర్ గా ఉద్యోగం సాధించి కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు అభినందనలు అందుకుంది. వివరాల్లోకి వెళితే.. హనుమకొండ జిల్లా కమలాపురం మండలం శ్రీరాములపల్లె (అంబాల) గ్రామానికి చెందిన గుండేటి గుండేటి కుమార్– స్వర్ణలత దంపతులకు ఇద్దరు పిల్లలు. కూతురు భావన ఎంఎస్సీ కెమిస్ట్రీ, కొడుకు రిషి కౌశిక్ ఎంఎస్ (కెనడా). కూతురిని లెక్చరర్ గా చూడాలన్నది తండ్రి కుమార్ ఆకాంక్ష. ఈ నేపద్యంలో తండ్రి ప్రోద్బలంతో భావన ఎంఎస్సీ కెమిస్ట్రీ కంప్లీట్ చేసింది. ఇదే సమయంలో శ్రీరాములపల్లెలోని వెల్దండ భగవాన్ తో భావనకు 2023 ఫిబ్రవరి 23న వివాహం జరిగింది. అయితే కూతురిని లెక్చరర్ గా చూడాలన్న తన కోరిక కలగానే మిగిలిపోయిందని కుమార్ బాధపడుతుండేవాడు. గమనించిన కూతురు భావన తన భర్త, అత్త, మామ అంగీకారంతో ప్రెగ్నెన్సీ అని తెలిసి కూడా పట్టుదలతో చదివి 2023 సెప్టెంబర్ 20న టీఎస్పీఎస్సీ జూనియర్ లెక్చరర్ కెమిస్ట్రీ రిటర్న్ టెస్ట్ రాసింది. కొద్ది రోజుల క్రితం అక్టోబర్ 28న వెలువడిన టీఎస్పీఎస్సీ జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో విజయకేతనం ఎగరవేసిన భావన లెక్చరర్ గా ఉద్యోగం సాధించి తన తండ్రి కుమార్ కలను సాకారం చేసింది. తన విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, అత్తమామలు, భర్త, కుటుంబ సభ్యుల సహకారమే కారణమని భావన తెలిపారు.

వర్సిటీలను ప్రక్షాళన చేయండి

- విశ్వవిద్యాలయాల గౌరవాన్ని పెంచండి
- తప్పులు చేస్తే కఠిన నిర్ణయాలు తప్పవు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కొత్త వైస్ ఛాన్సలర్లకు సీఎం దిశానిర్దేశం

అక్షరదర్బార్, హైదరాబాద్: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను సమూలంగా ప్రక్షాళన చేసి దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించాలని కొత్త వైస్ ఛాన్సలర్లకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దిశానిర్దేశం చేశారు. కొత్తగా నియమితులైన ఉపకులపతులు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో ఇవాళ భేటీ అయ్యారు. కొంత కాలంగా యూనివర్సిటీలపై నమ్మకం తగ్గుతోందని, మళ్లీ విశ్వాసం పెంచేలా పని చేయాలని ఉపకులపతులకు సీఎం రేవంత్ సూచించారు. విశ్వవిద్యాలయాల గౌరవాన్ని పెంచాలని వీసీలకు తెలిపారు. యూనివర్సిటీల గౌరవాన్ని పెంచాలని, వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలని సీఎం ఆదేశించారు. యూనివర్సిటీల్లో ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర అధ్యయనం కోసం అవసరమైతే కన్సల్టెన్సీలను నియమించుకొని నివేదిక తయారు చేసుకోవాలని రేవంత్రెడ్డి పేర్కొన్నారు. ఒత్తిళ్ల ప్రభావతంతో వీసీలను నియమించలేదని, ప్రతిభ, సామాజిక సమీకరణలనే పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపారు. వీసీలు బాగా పనిచేసి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని, తప్పులు చేస్తే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని రేవంత్రెడ్డి హెచ్చరించారు.

రేపు మడికొండకు సీఎం!

- డిప్యూటీ సీఎం, మంత్రులు కూడా..

అక్షరదర్బార్, హనుమకొండ: రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదివారం వరంగల్ మహానగరానికి రానున్నారు. మడికొండ వద్ద గల ఓ కన్వెన్షన్ హాల్ లో ఉదయం జరిగే ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కుమార్తె వివాహానికి ఆయన హాజరుకానున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు, భవనంల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా మడికొండ వద్ద జరిగే పెళ్లికి హాజరుకానున్నారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ కు చేరుకోనున్నారు. ఇతర మంత్రులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికార పార్టీ నేతలు పలువురు జంగా రాఘవరెడ్డి కూతురు వివాహానికి హాజరుకానున్నారు

రాష్ట్ర పండుగగా సదర్ సమ్మేళన్..

- యాదవులకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్
- ఉత్తర్వుల జారీచేసిన ప్రభుత్వం

అక్షరదర్బార్, హైదరాబాద్: యాదవులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. సదర్ పండుగకు రాష్ట్ర పండుగ హోదాను కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. రాష్ట్ర పండుగగా సదర్ సమ్మేళనాన్ని ప్రతి ఏడాది నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. రాష్ట్రంలో యాదవులు ఘనంగా జరుపుకునే పండుగల్లో సదర్ సమ్మేళన్ ఒకటి. దీపావళి మరుసటి రోజున దీన్ని జరుపుకుంటారు. సికింద్రాబాద్, హైదరాబాద్ నగరాల్లో ప్రతిష్టాత్మకంగా వేడుకలు నిర్వహిస్తారు. నేడు సాయంత్రం నిర్వహించిన సదర్ సమ్మేళనంలో పాల్గొనేందుకు

దేశంలోని పలు ప్రాంతాల నుంచి పేరొందిన దున్నపోతులు నగరానికి చేరుకున్నాయి. ఈమేరకు నేటి రాత్రి నుంచి రేపు తెల్లవారుజాము వరకు నగరంలోని పలుచోట్ల పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

అందరివాడు

కరడుగట్టిన గులాబీ సైనికుడు..
నిఖార్సైన ఉద్యమకారుడు
పార్టీలకు అతీతంగా అభిమాన గణం..

- ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే సేవాగుణం
- 2001 నుంచి నేటి దాక కేసీఆర్ కు నమ్మిన బంటు
- పరకాల కేంద్రంగా ఉద్యమానికి ఊపిరిలూదిన నేత..

నాగుర్ల వెంకన్న ... ఓ విలక్షణ నేత. పార్టీలకు అతీతంగా అభిమానగణం, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే సేవాగుణం మెండుగా ఉన్న లీడర్. అందరివాడుగా, అజాత శ త్రువుగా ఓరుగల్లు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఉమ్మ డి జిల్లాలో ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ప్ర త్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊపిరిలూదిన అతికొద్ది మంది నేత ల్లో ఆయన ప్రముఖులు. నమ్మిన సిద్ధాంతం కోసం తెగించి కొట్లాడే నైజం.. నమ్ముకున్న వాళ్ల కోసం అవమానాలనూ నవ్వుతూ స్వీకరించే వ్యక్తిత్వం ఆయన సొంతం. రెండుసార్లు ఎమ్మెల్యే టికెట్ చేజారినా.. తప్పటడుగు వేయలేదు, ప్రలోభాలకు లొంగలేదు. రాజకీయంగా ఒడిదొడుకులు ఎదురైనా కలబడి నిలడ్డారు. కళ్ళ ముందు ఎన్నో అవకాశాలు కనిపిస్తున్నా, కారు పార్టీనే నమ్ముకుని దానితోనే ప్రయాణం సాగిస్తున్నారు. అధినేత కేసీఆర్ నాయకత్వంలో నిఖార్సైన ఉద్యమకారుడిగా నడుస్తున్నారు. ప్రజలపై స్వారీ చేయడానికి రాజకీయాలు కాదని, సేవ చేయడానికేనన్న సిద్ధాంతాన్ని గట్టిగా నమ్మారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో చిరకాల స్వప్నం నెర వేరిందని, కేసీఆర్ అండ, జనం ఆశీస్సులతో చట్ట సభల్లోకి అడుగుపెట్టడమే మిగిలి ఉందని ధీమాతో ఉన్నారు. నర్సక్కపల్లి నుంచి పట్నందాకా నాగుర్ల వెంకన్న సాగించిన స్ఫూర్తిదాయక ప్రస్థానంపై అక్షర దర్బార్ ప్రత్యేక కథనం.. - అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

రెండుసార్లు ఎమ్మెల్యే టికెట్ మిస్..

నాగుర్ల వెంకటేశ్వర్లుకు పరకాలతోపాటు భూపాలపల్లి నియోజకవర్గాల్లో గట్టి పట్టుంది. ప్రజల కష్టసుఖాల్లోనూ ఆదుకునే వ్యక్తిగా ప్రత్యేక గుర్తింపు ఉంది. 2004లో శాయంపేట నియోజకవర్గానికి టీఆర్ఎస్ బాధ్యులుగా నాగుర్ల పనిచేశారు. ఆసమయంలో కాంగ్రెస్‌తో పొత్తులో భాగంగా టీఆర్ఎస్ ఆ స్థానాన్ని వదులుకోవాల్సి రావడంతో అవకాశం చేజారింది. 2009లో నియోజవర్గాల పునర్విభజనలో శాయంపేట అంతర్ధానం కాగా తాను జెడ్పీటీసీగా పనిచేసిన మొగుళ్ళపల్లి మండలం భూపాలపల్లి నియోజకవర్గంలో కలిసింది. దీంతో వెంకటేశ్వర్లు భూపాలపల్లి నుంచి టికెట్ ఆశించినా అధిష్టానం సిరికొండ మధుసూదనాచారికి ఇవ్వడంతో ఆయనకు మళ్లీ నిరాశే మిగిలింది. ఆ తర్వాత 2009, 2014 ఎన్నికల్లోనూ పరకాల నుంచి టీఆర్ఎస్ టికెట్ తృటిలో చేజారింది. అధినేత కేసీఆర్ ఆశయాల మేరకు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నాగుర్ల కాలికి బలపం కట్టుకొని తిరిగారు. ముఖ్యంగా 2014లో నాగుర్ల వెంకటేశ్వర్లకు పరకాల టికెట్ దక్కుతుందని అంతా భావించారు. చివరి నిమిషంలో అడ్వకేట్ ముద్దసాని సహోదర్‌రెడ్డిని నిలబెట్టారు. దీంతో నాగుర్లకు చేదు అనుభవమే ఎదురయింది. అనంతరం జరిగిన పరిణామాలతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి టీడీపీ నుంచి టీఆర్ఎస్‌లో చేరగా 2018లో కూడా టికెట్ ఆయనకే దక్కింది. ఇలా వరుసగా నాగర్ల వెంకటేశ్వర్లుకు టికెట్ చేజారిపోయింది.

అనేక పదవులు..

2001 నుంచి నేటి దాకా గులాబీ పార్టీలో క్రమశిక్షణ గల నేతగా నాగుర్ల ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి దాకా జరిగిన అనేక ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారు. 2001 నుంచి 2004 దాకా టీఆర్ఎస్ వరంగల్ జిల్లా కమిటీ ట్రెజరర్‌గా పనిచేశారు. 2002 నుంచి 2004 దాకా శాయంపేట నియోజకవర్గ బాధ్యులుగా విధులు నిర్వహించారు. 2004 నుంచి 2014 దాకా టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగారు. 2006 స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా నుంచి టీఆర్ఎస్ తరుపున ముగ్గురు జెడ్పీటీసీలు గెలుపొందగా అందులో నాగుర్ల ఒకరు. మొగుళ్లపల్లి నుంచి జెడ్పీటీసీగా విజయం సాధించిన ఆయన 2006 నుంచి 11 వరకు టీఆర్ఎస్ జెడ్పీ ఫ్లోర్ లీడర్‌గా సమర్థవంగా బాధ్యతలు నిర్వహించారు. ఆ సమయంలో ఉమ్మడి జిల్లాలో పార్టీ కార్యక్రమాల్లో అత్యంత కీలకంగా పనిచేశారు. 2010లో సకల జనుల సమ్మె సందర్భంగా అన్ని పార్టీలును ఒప్పించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జిల్లా పరిషత్‌లో తీర్మాణం చేయించారు. 2001 నుంచి 2014 వరకు పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లో పార్టీ కోసంపనిచేశారు. అలాగే ఎమ్మెల్యే టికెట్ చేజారడంతోపాటు పార్టీకి నాగుర్ల అందించిన సేవలను గుర్తించిన కేసీఆర్ రాష్ట్ర రైతురుణ విమోచన కమిషన్ చైర్మన్ పదవిని అప్పగించారు. 2017 నుంచి 2023 దాకా స్టేట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్నారు. అంతేగాక.. ఉమ్మడి వరంగల్ జిల్లా ఫర్టిలైజర్ష్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, ఆరె కుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

పరకాలలో జైలు జీవితం

హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండలంలోని నర్సక్కపల్లి నాగుర్ల వెంకటేశ్వర్లు స్వస్థలం. రాజేశ్వరరావు, కిష్టాబాయ్ తల్లిదండ్రులు. భార్య ఉమాదేవి, ప్రియతమ్, బింధుప్రియ కొడుకు కూతురు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా పూర్తి చేశారు. నవత వెంకన్నగా సుపరిచితుడైన నాగుర్ల .. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకున్నారు. తెలంగాణ రాష్ట్రసాధనే లక్ష్యంగా 2001 పురుడుపోసుకున్న టీఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పట్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో, ముఖ్యంగా పరకాల ప్రాంతంలో తెలంగాణ ఉద్యమవ్యాప్తికి తనవంతు కృషిచేశారు. అధినేత పిలుపునందుకొని గులాబీ సైనికుడిగా పరకాల కేంద్రంగా జరిగిన అనేక పోరాటాలకు నేతృత్వం వహించారు. ఉద్యమాన్ని మలుపుతిప్పిన చారిత్రక ఘటనల్లోనూ నిఖార్సైన ఉద్యమకారుడిగా తనదైన పాత్ర పోషించారు. ఈ క్రమంలోనే పోలీసుల నుంచి అనేక కేసులు, నిర్బంధాలు ఎదుర్కొన్నారు. ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారితోపాటు 30 మంది ఉద్యమకారులతో పరకాలలో సబ్ జైలులో జైలు జీవితం గడిపారు. అనతి కాలంలోనే కేసీఆర్ దృష్టిని ఆకర్షించారు. అంచెలంచెలుగా రాష్ట్రస్థాయి నేతగా ఎదిగారు.

- ఓరుగల్లు రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన నాగుర్ల ..
- కేసులు, నిర్బంధాలను ధిక్కరించిన వ్యక్తిత్వం..
- నర్సక్కపల్లి నుంచి పట్నందాకా స్ఫూర్తిదాయక ప్రస్థానం
- నవత వెంకన్నపై అక్షర దర్బార్ ప్రత్యేక కథనం..

ఓ గులాబీ లీడర్ డామినేషన్?

- పెద్దమనుషులని పిలిస్తే నిండా ముంచుతున్న వైనం
- చెలక జాగలు, ఇంటి స్థలాల వివాదాల్లో వీళ్లదే కీ రోల్...
- బాధితులకు అరగుండు కొట్టి పంపిస్తున్న నాయకుడు
- ఓ సామాజిక వర్గానికి చెందిన పెద్ద లీడర్ అండదండలు



అక్షరదర్బార్, కేసముద్రం: పేనుకు పెద్దరికం ఇస్తే నెత్తంతా కొరిగినట్టుగా పలువురి పెద్దమనుషుల తీరు అచ్చం అలానే ఉందని చెప్పవచ్చు. మధ్యవర్తిత్వం వహించే పెద్దమనుషులు సామాన్యులను అరిగోసలు పెట్టడంలో వీరికి వచ్చిన విద్య బహు గొప్పది. పోలీస్‌స్టేషన్‌లు, కోర్టుల చుట్టు తిరగలేక సామరస్యంగా ఊర్లో ఉన్న పెద్దమనుషుల దగ్గరికి వెళ్లి పరిష్కరించుకుందాములే అని ఆశ్రయించిన పాపానికి నిండా ముంచి కూర్చో బెడుతున్నారు. పొలాల పంచాయతీలని, ఇంటి జాగల గెట్ల పంచాయతీలని,అన్నదమ్ముల వివాదాలని, భార్యా భర్తల వాగ్వాదాలని ఇలా అనేకం పెద్దమనుషుల్లో కూర్చో బెడితే ఇక తెగనివ్వరు.. అగ తెగనివ్వరు. డిపాజిట్ పెట్టడం చట్ట రిత్య నేరం అంటూనే బాధితులతో డిపాజిట్ లు పెట్టిస్తూ డబ్బులు నిండా ఒడిసే వరకు.. ఇదే తంతును కొనసాగించి ఆకరికి ఎటూ పరిష్కరించకుండానే వదిలేసే బహుగొప్ప మేధావులు ఆ మండలంలో మెుపయ్యారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల పరిధిలోని అనేక గ్రామాల్లో వైట్ కాలర్ పెద్ద మనుషులు తీరు అనేక విమర్శలకు దారి తీస్తోంది. బాధితులు.. నెత్తిన దుమ్మెత్తి పోసుదు ఒక్కటే తక్కువైందని చెప్పాలి. ఇటీవలి కాలంలో ఆయా గ్రామాలలో మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లుగా మారిన వారు పంచాయతీలు పరిష్కరించడమే వారి వృత్తిగా పెట్టుకున్నారు. గ్రామాల్లో లీడర్లు అయి పొడుగెల్లదీసింది ఏం లేదు కానీ.. వివాదాలకు పెద్దమనుషులం అంటూ గల్లా ఎగరేసుకొని కూర్చోవడం పరిపాటిగా మారింది. అందరూ ఇలానే ఉన్నారా అంటే.. కాదు.. కానీ ఖచ్చితంగా కొందరికి ఇది వృత్తిగానే మారింది.

- మండల పరిధిలో...

మండలం పరిధిలోని ఓ గ్రామంలో ఇటీవల ఓ భార్యభర్తల వివాదంలో ఓ గ్రామానికి చెందిన మోతెబారిని బాధితులు కలిసారు. గులాబీ పార్టీలో ఆయన కీలక నాయకుడిగా, ఓ గ్రామానికి మాజీ ప్రజాప్రతినిధిగా గతంలో పని చేశారు. సరే అని బాధితులు.. ఆ పెద్దమనిషిని ఆశ్రయిస్తే.. వివాదం పరిష్కరించేందుకు తోడ్పడకుండా.. సమస్యను ఝటిలం చేయడంలో క్రియాశీలక పాత్రే పోషించారు. మనోడే కదా అని ముందట పెట్టినందుకు నిండా ముంచి కూర్చోబెట్టినట్టుగా ఒకమానంగా ఆ పంచాయతీని తెగనివ్వడం లేదు. ఆకరికి ఆ బాధితులు మీడియా ప్రతినిధులను ఆశ్రయించారు. ఎంతకూ నచ్చజెప్పే ప్రయత్నం చేసిన ఈ వైట్ కాలర్ పెద్దమనిషి.. తన ఒంటెద్దు పోకడ కారణంగా అది పరిష్కారం కాలేదు. దీంతో ఒలబల ఏడ్చుకుంటూ.. వెళ్లిపోయిన దుస్థితి. ఇది ఒక్కటి మచ్చుతునకగానే చెప్పొచ్చు. ఇలా అనేక వివాదాల్లో ఈయన చేసే ఎత్తుగడలు, కుట్రలు, కుతంత్రాలు ఇలానే ఉంటాయని గ్రామస్థులు అంటున్న పరిస్థితి. తెల్లచొక్కా పెద్దమనిషికి దగ్గరివాడైతే ఒక న్యాయం, దూరం వాడైతే ఒక న్యాయం. గ్రామాల్లో పలువురు పెద్దమనుషుల మాటలను వినకుండా.. అంతా నాదే నడవాలి, అంతా నేను చెప్పిందే వినాలి అన్న చందంగా ఈ బిఆర్ఎస్ లీడర్ వ్యవహరించడంతో.. ఆయన ఇప్పుడు విమర్శల పాలవుతున్నాడు. జిల్లా స్థాయిలో ఓ బలమైన సామాజిక వర్గానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడి అండదండలతోనే ఇలా మండలంలో చెలరేగిపోతున్నాడని గ్రామంలో గుసగుసలాడుకుంటున్న పరిస్థితి. త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలలో పోటీ చేయనున్నట్లు సమాచారం. ఇతని వ్యవహారం ఇలానే ఉంటే ప్రజలు దుమ్మెత్తి పోస్తారనే గుసగుసలు వినిపిస్తున్నయి. ఇక మండలం పరిధిలోని ఓ మేజర్ గ్రామంలో కూడా పెద్దమనుషుల తీరు ఇలానే ఉందట. ఇలా.. మండల పరిధిలో అనేక మంది తెల్లచొక్క పెద్దలు.. ఇదే తంతును కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా బాధితులకు న్యాయం చేయాల్సిన పరిస్థితి ఎంతైనా ఉంది. ఇప్పటికైనా.. ఈ వ్యవహారాలకు పెద్దమనుషులు స్వస్థి పలకాలని కోరుతున్నారు..

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే దొంతి

వైద్య విద్యార్థినికి ఎమ్మెల్యే దొంతి భరోసా

అక్షర దర్బార్, దుగ్గొండి : వైద్య విద్యార్థిని పైచదువులకు నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి అండగా నిలిచాడు. ఖానాపురం మండలం మంగళవారిపేట గ్రామానికి చెందిన భూక్య దేవేందర్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన పెద్ద కుమార్తె భూక్య సేవిక చదువుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవగా యూట్యూబ్ లో నీట్ ఎగ్జామ్ కు ప్రిపేరై మంచి ర్యాంకు సాధించింది. దీంతో ఎంబీబీఎస్ సీటు కలకత్తాలో రావడంతో ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చదివించలేని స్థితిలో ఉన్న వారి పరిస్థితిని చూసి కుటుంబ సభ్యులను తీసుకుని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సంపేట ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైద్య విద్యార్థి ఖర్చుల నిమిత్తం సంవత్సరానికి రెండు లక్షల చొప్పున నాలుగేళ్లకు అయ్యే ఖర్చులను తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థిని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

నిరంజన్ కు అంబేద్కర్ విగ్రహం అందజేస్తున్న అనిత రామకృష్ణ

బీసీ కమిషన్ చైర్మన్ ను కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్

అక్షర దర్బార్, పరకాల : హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ ను పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయనతోపాటు మున్సిపల్ కౌన్సిలర్స్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు, పంచగిరి జయమ్మ హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన తొర్రూరు ఆర్డీవో

అక్షర దర్బార్, తొర్రూరు: తొర్రూరు ఆర్డీఓగా గణేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం తొర్రూరు పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. అనంతరం నూతన ఆర్డీఓకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఆర్డీవో

ఒరిస్సా టు అహ్మదాబాద్

- ట్రైన్ లో గంజాయి రవాణా
- చాకచక్యంగా పట్టుకున్న కేసముద్రం పోలీసులు
- సుమారు 2.5 లక్షల విలువగల గంజాయి స్వాధీనం

అక్షర దర్బార్,కేసముద్రం : పోలీసులు పదికిలోల గంజాయిని పట్టుకున్న సంఘటన కేసముద్రం మండల కేంద్రంలో శనివారం నాడు చోటు చేసుకుంది.ఈ సందర్భంగా మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య వివరాలను మీడియాకు వెల్లడించారు.ఒడిస్సా రాష్ట్రం గజపతి జిల్లా దుంగస్థల్ గ్రామానికి చెందిన కిషంత్ నాయక్(23) అను వ్యక్తి ఒడిస్సా రాష్ట్రం నుండి గంజాయిని తీసుకొని నవజీవన్ ట్రైన్ లో అహ్మదాబాద్ కు వెళుతున్నాడని తెలిపారు.ఈ క్రమంలో ట్రైన్లో పోలీస్ చెకింగ్ ఉందన్న భయంతో కిషంత్ నాయక్ మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో దిగి అక్కడి నుంచి వరంగల్ వైపు గుర్తుతెలియని వాహనంలో వెళుతున్నాడని తెలిపారు.ఈ నేపథ్యంలో పోలీసులు కేసముద్రం ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా సదరు వ్యక్తి గంజాయితో పారిపోతుండగా అదుపులోకి తీసుకుని విచారణ చేయడంతో తన వద్ద రెండు బ్యాగులలో 10 కేజీల ఎండు గంజాయి ఉందని తెలిపారు.దాని విలువ సుమారు 2.5 లక్షలు ఉంటుందని చెప్పారు.గంజాయిని స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు సిఐ సర్వయ్య తెలిపారు.ఇట్టి కేసులో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ సీఐ సర్వయ్యను,ఎస్సై మురళీధర్ రాజును జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్ ఈ సందర్భంగా అభినందించారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

తెలంగాణ ఓటర్లు 3,34,26,323

- ఈనెల 28వరకు డ్రాఫ్ట్ జాబితాపై అభ్యంతరాలు
- జనవరి 6న ఫైనల్ లిస్ట్ ప్రకటన
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో మొత్తం 3,34,26,323 మంది ఓటర్లు ఉన్నారని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో శనివారం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. కొత్తగా 8 లక్షల కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 4.14 లక్షల ఓటర్లను తొలగించామని తెలిపారు. తెలంగాణలో 551 పోలింగ్ కేంద్రాలు పెరిగాయన్నారు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను ఈనెల 28వ తేదీ వరకు స్వీకరిస్తామని, జనవరి 6న ఓటర్ల తుది జాబితా ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. ఈనెల 6 నుంచి తెలంగాణవ్యాప్తంగా చేపట్టనున్న కుల గణనలో ఓటర్ గుర్తింపుకార్డు కీలకంకానున్నందున ఎన్నికల సంఘం ప్రకటించిన ఈ జాబితాతో సర్వే అధికారులకు మరింత సులభతరం కానుంది.

మైలురాయిగా బీసీ కుల గణన

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, భూపాలపల్లి: దేశ చరిత్రలో బీసీ కుల గణన గొప్ప మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన పీసీసీ ఆదేశాల మేరకు బీసీ కులగణన అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం నవంబర్ 6 నుండి చేపట్టబోతున్న బీసీ కులగణన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు చేపట్టారో వారికే తెలియదని ఎద్దేవా చేశారు. ప్రజా ప్రభుత్వంలో నవంబర్ 30వ తేదీ వరకు చేపట్టబోతున్న బీసీ కులగణన అన్ని కులాల ఆర్థిక స్థితిగతులను తెలిపేలా ఉంటుందన్నారు. బీసీ కులగణనను చేపట్టే క్రమంలో ప్రతిపక్ష నాయకులు ఇబ్బందులు పెట్టే అవకాశాలు ఉన్నాయని, గ్రామాలల్లో కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీ కులగణన చేపడతామని చెప్పిన విషయాన్ని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 6 నుండి 30 వరకు బీసీ కులగణన పూర్తి చేసి, చట్టబద్ధత కల్పించి, స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు.

దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ మాట ప్రకారము జరుగుతున్న ఈ సర్వేను ఈ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదన్నారు. ఈ సర్వే రాబోయే రోజుల్లో అన్ని రకాల పథకాలను అందించుటకు ఇది ఒక మెగా హెల్త్ చెకప్ లా,భవిష్యత్

ప్రక్రియ పూర్తి చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సమాచారంను సేకరిస్తున్న వారు, సమాచారం తెలుపుతున్న ప్రతీ ఒక్కరూ ఈ యొక్క సర్వేలో భాగస్వాములై సహకరించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి, జిల్లా నాయకులు రాం నరసింహారెడ్డి, రాష్ట్ర అధికారిక ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, పిసిసి సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ నాయకులు అప్పం కిషన్ కౌన్సిలర్లు శిరుప అనిల్, దాట్ల శ్రీనివాస్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణయ్య పాల్గొన్నారు.

సన్మానం..

భూపాలపల్లిలోని కేటీకే-5 ఇంక్లైన్ ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై బుచ్చయ్య దంపతులను సన్మానించారు. అదేవిధంగా, ఆర్.కనకయ్య, బి.కిషన్, కె.రమేష్ కూడా ఉద్యోగ విరమణ పొందగా, వారిని సన్మానించారు. చేశారు. కార్యక్రమంలో నాయకులు పసునూటీ రాజేందర్, రాజేష్ ఠాకూర్, 6ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ లక్ష్మీనారాయణ, బండి వెంకటేష్,అజ్మీరా తిరుపతి పాల్గొన్నారు

విష్ణు ను ఆదర్శంగా తీసుకోవాలి

సింగరేణి ఫిట్టర్ ఉద్యోగ నియామక పరీక్షల్లో రాష్ట్రంలోనే మూడోర్యాంకు సాధించిన ఓరుగంటి విష్ణును ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి మంజూర్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విష్ణును సన్మానించారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ చల్లూరి మధు,కౌన్సిలర్ కురిమిళ్ళ రజిత శ్రీనివాస్, ముంజాల రవిందర్ గౌడ్,యూత్ నాయకులు అజ్మీరా తిరుపతి నాయక్ తదితరుల పాల్గొన్నారు.

తూకం లీలలు!

- ఎంఎల్ఎస్ గోదాము వద్ద ఒక బియ్యం బస్తా తూకం వేయగా 53 కిలోల బరువు
- అదే బస్తాను రేషన్ దుకాణంలోని కాంటాపై తూకం వేస్తే 49 కిలోల 730 గ్రాములు
- ఒకే బియ్యం బస్తాను తూకం వేసిన రెండు కూడా ఎలక్ట్రానిక్ కాంటాలే
- ఒక బియ్యం బస్తాలోనే మూడు కిలోలకు పైగా తేడా
- గోదాము వద్ద కాంటాను అడ్జస్ట్ చేశారని ఆరోపిస్తున్న డీలర్లు
- చర్చనీయమైన పౌరసరఫరాల సంస్థ కాంటాల వ్యవహారం
- సంస్థ అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు

అక్షరదర్బార్, పరకాల : పౌరసరఫరాల సంస్థలో శాఖలో అక్రమార్కుల లీలలు విమర్శలకు తావిస్తున్నాయి. రేషన్ బియ్యం తూకంలో చీటింగ్ జరుగుతున్నట్లు స్పష్టం అవుతుంది. ఎలక్ట్రానిక్ కాంటాలు అమల్లోకి వచ్చినప్పటికీ కొందరు తూకంలో మోసాలకు పాల్పడుతున్నారు. పౌరసరఫరాల సంస్థ గోదాముల వద్ద, రేషన్ దుకాణాల వద్ద కాంటాలపై తూకంలో తేడాలు వస్తున్నాయి. దీంతో ఈ కాంటాల్లో ఏది కరెక్ట్ అనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది. పౌరసరఫరాల సంస్థ అధికారులు తమకు తూకం వేయకుండానే బ్యాగు లెక్కన రేషన్ బియ్యం అందజేస్తున్నారని చౌక దుకాణాల డీలర్లు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఒక్కో బ్యాగులో 50 కిలోల బియ్యం ఉన్నట్లు లెక్క వేస్తున్నారని, తీరా రేషన్ దుకాణానికి తీసుకెళ్లాక ఆ బ్యాగులోని బియ్యాన్ని తూకం వేస్తే ఒకటి రెండు కిలోల బియ్యం తక్కువగా ఉండటం వల్ల తాము నష్టపోతున్నామని డీలర్లు పేర్కొంటున్నారు. బ్యాగు లెక్కన కాకుండా తూకం వేసి తమకు రేషన్ బియ్యాన్ని అందజేస్తే తమకు నష్టం రాదని చెప్తున్నారు. ఎంఎల్ఎస్ గోదాముల వద్ద ఉన్న ఎలక్ట్రానిక్ కాంటాలపై తూకం వేసి రేషన్ బియ్యాన్ని తమకు అందజేయాలని చాలాకాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని ఎంఎల్ఎస్ గోదాముల వద్ద అధికారులు పౌరసరఫరాల సంస్థ అధికారులు ఎలక్ట్రానిక్ కాంటాపై తూకం వేసి రేషన్ బియ్యాన్ని డీలర్లకు అందజేస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కో బస్తా తూకంలో బియ్యం బరువులో తేడా వస్తుండటంతో పౌరసరఫరాల సంస్థ

అధికారుల పనితీరు ప్రశ్నార్థకంగా మారుతుంది.

- పరకాల గోదాము వద్ద..

హనుమకొండ జిల్లా పరకాలలోని ఎంఎల్ఎస్ గోదాము వద్ద అధికారులు శుక్రవారం చౌక దుకాణాల డీలర్లకు ఎలక్ట్రానిక్ కాంటాపై తూకం వేసి రేషన్ బియ్యాన్ని అందజేశారు. ఈ క్రమంలో పరకాల పట్టణంలోని ఓ చౌక దుకాణం డీలరుకు సంబంధించి అందజేసిన బియ్యాన్ని ఈ గోదాము వద్ద తూకం వేయగా బియ్యంతో కూడిన ఒక బ్యాగు బరువు 53 కిలోలు ఉన్నట్లు తేలింది. వాస్తవంగా పౌరసరఫరాల సంస్థ అధికారులు చెబుతున్న ప్రకారం ఒక బ్యాగులో 50 కిలోల బియ్యం ఉంటే తూకం వేయగా గన్ని సంచి బరువును కలుపుకొని 50 కిలోల 650 గ్రాములు ఉండాలి. అయితే పరకాలలోని ఎంఎల్ఎస్ గోదాము వద్ద ఉన్న ఎలక్ట్రానిక్ కాంటాపై ఓ బియ్యం బస్తాను తూకం వేయగా 53 కిలోల బరువు రావడంతో డీలర్లు ప్రశ్నించారు. 50 కిలోల బియ్యం ఉండాల్సిన బ్యాగులో 52 కిలోలకుపైగా బియ్యం ఉండటం ఏమిటని పౌరసరపాల సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బ్యాగుల్లో బియ్యం 50 కిలోల కంటే ఎక్కువగా, తక్కువగా ఉంటున్నాయనే ఆరోపణలకు ఇది నిదర్శనమని అన్నారు. 53 కిలోల బరువు వచ్చిన బస్తాను తీసుకెళ్లిన పరకాల పట్టణంలోని రేషన్ దుకాణం డీలరు తన షాపులోని ఎలక్ట్రానిక్ కాంటాపై తూకం వేయగా 49 కిలోల 730 గ్రాములు ఉన్నట్లు తేలింది. దీంతో ఎంఎల్ఎస్ గోదాము వద్ద ఉన్న కాంట, రేషన్ దుకాణంలోని కాంటా పని తీరుపై చర్చకు తెర లేచింది. ఈ రెండు ఎలక్ట్రానిక్ కాంటాల్లో ఏది కరెక్ట్ అనేది ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. రేషన్ దుకాణాల డీలర్లు మాత్రం ఎంఎల్ఎస్ గోదాము వద్ద ఉన్న ఎలక్ట్రానిక్ కాంటాను రేషన్ బియ్యం తూకం వేస్తే బ్యాగులో బియ్యం బరువు 50 కిలోలకుపైగా వచ్చే విధంగా అడ్జస్ట్ చేశారని ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా పౌరసరఫరాల సంస్థలో అక్రమార్కులు దోపిడీకి పాల్పడుతున్నారనేది స్పష్టం అవుతుంది.

మాట్లాడుతున్న రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, హాజరైన కలెక్టర్లు, ముఖ్య అధికారులు

కుల గణనతో మేలు

- రిజర్వేషన్ దామాషాను ఖరారు చేసే బృహత్తర కార్యక్రమం
- రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్
- హనుమకొండ కలెక్టరేట్ లో రాష్ట్ర బీసీ కమిషన్ సమావేశం
- ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, కుల సంఘాల నుంచి విజ్ఞప్తులు..

అక్షరదర్బార్, హనుమకొండ: రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ దామాషాను ఖరారు చేసే బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను ఖరారు చేసే అంశంపై బహిరంగ విచారణలో భాగంగా రాష్ట్ర బీసీ కమిషన్ బృందం ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధుల నుంచి విజ్ఞప్తులను స్వీకరించింది. శనివారం హనుమకొండ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి అభిప్రాయాలు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈసందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ.. బహిరంగ విచారణలో ఆరు జిల్లాల నుండి దరఖాస్తులను స్వీకరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఈనెల 6వ తేదీ నుండి కుల సర్వే ప్రారంభమవుతుందని, సర్వే జరిగేటప్పుడు తమ వివరాలను ఎన్యుమరేటర్లకు అందించాలన్నారు. అదేవిధంగా ఆయా జిల్లాల కలెక్టర్లు బీసీల స్థితిగతుల ఆధారంగా వివిధ అవకాశాల కల్పనకు కృషి చేయాలన్నారు. కొన్ని కులాలు తమ కులం పేర్లను మార్చాలని నివేదించారని, కమిషన్ ఇందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో అన్ని కుటుంబాలు నమోదు అయ్యేటట్టు ఆయా కుల సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్ లో ప్రజాభిప్రాయ బహిరంగ విచారణకు వచ్చిన బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులకు హనుమకొండ, వరంగల్, ములుగు, జనగామ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, దివాకర, రిజ్వాన్ భాషా షేక్ మొక్కలను అందించి ఘన స్వాగతం పలికారు. హనుమకొండ కలెక్టరేట్లో సాయంత్రం ఆరు గంటల వరకు రిజర్వేషన్లు, కులాల స్థితిగతులపై వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజల నుండి అభ్యర్థనలను వినడంతోపాటు లిఖితపూర్వకంగా అందించిన విజ్ఞప్తులు, దరఖాస్తులను బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు జయప్రకాశ్, సురేందర్, బాలలక్ష్మీ స్వీకరించారు.

ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు

రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

అక్షర దర్బార్,తొర్రూరు/ పెద్దవంగర: రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం పెద్దవంగర మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. ధాన్యం కొనుగోలులో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, నెహ్రూ నాయక్, మురళి, గోపాల్, హరికృష్ణ, శ్రీను, వెంకన్న, శ్యామ్, రాజు యాదవ్, సుధాకర్, సీతారాం మరియు మండల ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మానుకోట మార్కెట్ కమిటీ చైర్మన్ గా సుధాకర్

- వైస్ చైర్మన్ గా మదన్ గోపాల్

అక్షరదర్బార్, మహబూబాబాద్: మహబూబాబాద్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్ గా ఎస్లావత్ సుధాకర్, వైస్ చైర్ పర్సన్ గా లోయ మదన్ గోపాల్ తో పాటు నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. దీంతో కలిపి ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 100 అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాన్ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.

పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

అక్షర దర్బార్, మహాదేవపూర్: ప్రేమిస్తున్నాను పెళ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసిన షేక్ అబ్దుల్ ఖాలీక్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి జైలుకు పంపించినట్లు మహాదేవపూర్ ఎస్సై తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మహిళ 24 సంవత్సరాలు ను ప్రేమిస్తున్నాను పెళ్లి చేసుకుంటానని చెప్పి తనను మోసం చేశాడని మహిళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేసి శనివారం కోర్టులో హాజరు పరచగా అతనిని జైలుకు పంపించినట్లు తెలిపారు.

తహసీల్దారే ఫైనల్..

- ఇందిరమ్మ ఇండ్లకు రేషన్ కార్డు తప్పనిసరికాదు
- భూమి ఉన్నవారికి రూ.5 లక్షలు ..
- జాగా లేనివారికి 75 గజాల స్థలం ..
- ఈనెల 5, 6 తేదీల్లో గ్రామసభలు
- 20న లబ్ధిదారుల ఫైనల్ లిస్ట్..
- డిసెంబర్ లో సర్పంచ్ ఎన్నికలు..
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

అక్షరదర్బార్, హైదరాబాద్: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై ఎమ్మెల్యే, ఇందిరమ్మ కమిటీలు సూచించినప్పటికీ తహసీల్దార్ ఫైనల్ అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు రేషన్ కార్డు తప్పనిసరి కాదని క్లారిటీ ఇచ్చారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యత ఉంటుందని స్పష్టంచేశారు. గ్రామసభ నిర్ణయించిన వారికే ఇండ్ల టాయింపు ఉంటుందని అన్నారు. అక్కడి పరిస్థితుల ఆధారంగా ఒక కుటుంబానికి రెండు ఇండ్లు ఇచ్చినా తమకు అభ్యంతరం లేదని చెప్పారు. వచ్చే 4 ఏళ్లలో 20 లక్షల ఇల్లు కట్టి ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. భూమి ఉన్నవారికి రూ. 5 లక్షలు ఇస్తామని, జాగా లేని వారికి 75 గజాల స్థలం కూడా ఇస్తామని పొంగులేటి చెప్పారు. ఈనెల 5, 6 తేదీల్లో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తారని, ఈ నెల 20న ఫైనల్ లిస్ట్ రెడీ చేస్తామని పొంగులేటి వివరించారు.

డిసెంబర్ లో సర్పంచ్ ఎన్నికలు

వచ్చే డిసెంబర్‌లో సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. సంక్రాంతి నాటికి కొత్త పాలకవర్గాలు కొలువు తీరుతాయని అన్నారు. కొత్త సర్పంచుల హయాంలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 12, 991 పంచాయతీలకు సర్పంచులు, వార్డ్ మెంబర్లను ఎన్నుకోనున్నట్లు వెల్లడించారు.